"ప్లోక్స్!"

జుట్టు చిక్కు విప్పుకుంటున్న నేను దువ్వెన టేబిల్ పై వడేసి వెళ్ళబోయాను. గడప దగ్గర నిలబడి వీథిలోకి చూస్తున్న సుజాత పరుగున వెళ్ళింది. నా కెవరూ ఉత్తరాలు వ్రాసినవారు లేరు. అప్పుడప్పుడు బాబాయి వ్రాస్తుంటారు. సుజాతకు తరుచూ వస్తుంటాయి. అందుచేతనే నేను మామూలుగా దువ్వుకో సాగాను.

"నీకే ఎవరో ఉగాది గ్రీటింగ్స్ పంపారు. నా కేం రాలేదు" అంటూ ఉసూరని పక్కనే ఉన్న కుర్చీలో కూలబడింది. ముఖంలో నిరాశ స్పష్టంగా గోచరిస్తోంది.

"నాకు గ్రీటింగ్స్ పంపినవా రెవరా?" నాలో ఆశ్చర్యం, కుతూహలం మొలకెత్తాయి. ఆత్రంగా చూశాను. లోకల్ పోస్ట్!

"కె. కృష్ణకాంత్." అప్రయత్నంగా బయటకు చదివేశాను.

"నాకు తెలియని ఎవరా కృష్ణకాంత్!" చటుక్కున లేచి నా దగ్గరికి వచ్చింది సుజాత. ఆ ముఖంలో ఇందాకటి విసుగు మాయమై దాని స్థానే చిలిపితనం చిందులాడుతున్నది.

"అదే నాకు తెలియటం లేదు" అన్నాను.

"నీకు తెలియకపోవడమేమిటి? నువ్వేదో దాస్తున్నా వమ్మాయి."

"నిజంగా నాకు అత నెవరో తెలియదు. నా కదే ఆశ్చర్యంగా ఉంది. నాకేమైనా రహస్యాలుంటే నీ కంటే నా కెవరున్నారే అవి చెప్పకపోవడానికి" అన్నాను, నన్ను నమ్మమన్నట్లుగా.

"అయితే, ఇదేదో మిస్టరీలాగుందే!" అంది బుగ్గన వేలుంచుకుని ఆలోచిస్తున్న ధోరణిలో.

"ఎవరో లెద్దూ! ఊరుకుంటే సరిపోలేదూ" అన్నాను విసుగ్గా.

"అబ్బే! అదేం కుదరదు. నీపై అంత శ్రద్ధ చూపుతున్న ఆ పురుషపుంగవుని తెలుసుకుని తీరాలి" అంది పట్టుదలగా.

"సరే, ఆ పరిశోధనే నువ్వే ప్రారంభించు" అన్నాను, జడ అల్లుకోవటం పూర్తిచేసి వెనకకు వేసుకుంటూ.

"ఈ పేరున్న వా రెవరైనా, ఎప్పుడైనా నీకు తెలిసినట్లు జ్ఞాపకముందా?" అడిగింది సుజాత. నేను కాసేపు ఆలోచించాను.

"నా చిన్నప్పుడు మా ఊర్లో మా ఇంటి కెదురుగా ఒక కుటుంబంవారు ఉండేవారు. వారికి ఒక అబ్బాయి, అమ్మాయి ఉండేవారు. ఆ అబ్బాయి పేరు కృష్ణకాంత్. మేమిద్దరం మంచి స్నేహంగా ఉండేవాళ్ళం" అని చెప్పాను.

"ఆ అబ్బాయే ఇత నెందుక్కాకూడదు?" అంది టక్కున సుజాత.

"అదెలా సంభవం!"

"సంభవమో, అసంభవమోగాని వాడే ఇంతవాడై, అంతవాడై, నీకు గ్రీటింగ్స్ పంపే టంతటివాడై ఉంటాడు. నిన్నెక్కడో చూసి గుర్తుపట్టి ఉంటాడు. ని న్నొక్కసారి ఆశ్చర్యంలో ముంచెత్తాలని ఆలా చేసి ఉంటాడు" అంది దృఢంగా.

"చాల్లే నీ ఊహాగానాలు. పద. భోజనం చేద్దాం" అన్నాను.

"నా గానాలకేంగాని ముందు ముందు నీ మధుర గానాలు వినవలసి వస్తుంది" అంది తియ్యగా నవ్వుతూ.

స్నేహమయ హృదయంకన్నా తీయని దేదీ లేదనిపించింది నా కాక్షణంలో. ఇద్దరం భోజనాలు ముగించాం.

"ఏది ఏమైనా నీ కిది శుభసూచనేలే!" అని రాత్రివరకూ ఏదో ఒకటి చిలిపిగా అంటూనే ఉంది సుజాత. స్నేహమే అలాంటిది. స్నేహంలో లోతులు తెలియని హృదయాలతో స్నేహం చేస్తే చప్పగా ఉంటుంది గాని, సుజాత లాంటి స్నేహితురాలు అపురూప వరం. కొందరు కాలక్షేపానికే చెలిమిని చేపడతారు. అవసరాలు గడుపుకోవటానికి కొందరు స్నేహాన్ని ఎర చూపుతారు. కాని, సుజాత స్నేహబలం కొండంత అండ నాకు. సుజాత అన్నట్లు ఆ కృష్ణకాంతే గ్రీటింగ్స్ కృష్ణకాంత్ కాకూడదా? ఏమో? ఆ రోజులు ఎంతటి సుధామయమైనవి! సాగరం లాంటి నా మనస్సులోని స్మృతి తరంగాలు చిన్ననాటి తీరంవైపు ఎగిశాయి.

* * *

వైశాఖమాసపు ఎండలో మండిన భూమిని తన చల్లని హస్తాలతో స్పర్శిస్తూ ముచ్చటగా ముద్దిడుకుంది మంద మందంగా సాగే మలయమారుతం. ఎండతీవ్రతకు గూడు వీడని పక్షులు కొమ్మలపై చేరి ఆకాశంలో హాయిగా విహరిస్తూ మధుర మంజుల ధ్వనులను సృష్టిస్తున్నాయి. సంధ్యాకాంత సంధ్యారాగాన్ని పులుముకుంది. అక్కడక్కడున్న పాలనురుగుల్లాంటి మేఘమాలికలు డోలికలూగుతూ నిర్మల నీలాకాశపుటంచులను తాకాలని పరుగు లిడుతున్నట్లున్నాయి. ఎండవేడిమి తాకిన శరీరాలు చల్లగాలికి సేద తీరాయి.



# [illegible]



– ఉరిటి ఉమాదేవి

"చంద్రా! నీ కోసం ఎదురింటి వా కబ్బాయి వచ్చాడు చూడు" అన్న రాజేశ్వరి పిలుపుకి దొడ్లో సన్నజాజులు, మల్లెలు కోసి పరికిణీలో వేస్తున్న చంద్ర పరుగున వచ్చింది. ఎదురింటిలో మూడు రోజుల క్రితం ఎవరో కొత్తగా దిగారు. ఒక అబ్బాయి, అమ్మాయి ఉన్నారు. వారితో స్నేహం కోసం చూస్తున్నది చంద్ర. కోరుకున్న చెలిమి కోరి వస్తోంది. ఉంగరాల జుట్టుతో, ఎఱ్ఱని పెదవులతో, సన్నగా, ఎఱ్ఱని తెలుపుతో నాజూగ్గా, చూడగానే అమ్మాయి అనిపించే తీరుతో ఉన్నాడు ఆ అబ్బాయి. ఓడీయుంగా మెట్లమీద నిలబడి ఉన్నాడు. చంద్ర కంటే మూడు నాలుగేళ్ళు పెద్ద ఉండవచ్చు. చంద్ర కళ్ళు విప్పార్చి ఆశ్చర్యంగా చూస్తూ నిలుచుంది.

"చూస్తూ నిలుచున్నావేం, చంద్రా? వాళ్ళ చెల్లాయికి ఆడుకోవటానికి ఎవరూ లేక ఏడుస్తోందట. వెళ్ళు" అంది రాజేశ్వరి.

పరికిణీలో ఉన్న పూలన్నీ అమ్మ ముందర పోసి ఆ అబ్బాయి వెనక ఉత్సాహంగా వెళ్ళింది.

తన ఈడు పాపే తెల్లగా, బొద్దుగా ఉంది. పొట్టి గౌను, పైకి ఎత్తి కట్టిన జుట్టు. ఆటవస్తువులన్నీ ముందు పెట్టుకుని దిగులుగా కూర్చుని ఉంది. వాళ్ళ నాన్నగారు వరండాలో కుర్చీలో కూర్చుని పేపరు చూస్తున్నారు. చంద్రను చూడగానే ఆ పాప ముఖం వికసించింది. ఆ పాప ముందున్న ఆట వస్తువులను చూడగానే చంద్ర ముఖం ఆనందంతో వెలిగింది. కాని, వాళ్ళ నాన్నగారిని చూసి ఆగిపోయింది చంద్ర.

"అదుగో! మా సుధతో ఆడుకో!" అనేసి ఆ అబ్బాయి లోనికి వెళ్ళిపోయాడు. చంద్ర సుధ దగ్గరి కెళ్ళింది.

"రోజూ వస్తావా మనిద్దరం జట్టుగా ఆడుకుందాం" అంది సుధ.

"ఓ, వస్తాను" అంది, చేపల్లాంటి కళ్ళను తిప్పుతూ చంద్ర.

"నీకు బంతాట వచ్చా?"

"ఊఁ."

"సరె. ఈ వేళ వీటితో ఆడుకుందాం" అని అన్నీ సర్దసాగింది సుధ. రంగు రంగుల బొమ్మ లన్నింటిని ఆశ్చర్యంగా చూస్తోంది చంద్ర.

ఆ అబ్బాయి బయటకు వచ్చి బంతితో ఆడుకో సాగాడు.

వాళ్ళమ్మ వచ్చి చంద్రను చూసి ముచ్చట పడింది. కొంచెం చాయ తక్కువయినా కళ గల మోము. పెద్ద పెద్ద కళ్ళు. పొడుగాటి రెండు జడలు, చిన్న నోరు. తీర్చిన ముక్కు, విశాలమైన ఫాలభాగం. ఆపిల్ పండు లాంటి బుగ్గలు. ముద్దొచ్చేటట్లుంది.

"ఏం పేరు, పాపా?" ఆదరంగా అడిగింది.

"చంద్రిక" అంది తీయని గొంతుతో.

కళ్ళలో మెరిసే వెన్నెలకు తగిన పేరే అనుకుంది ఆమె.

"చదువుకుంటున్నావా?"

"నాలుగవ క్లాసు చదువుతున్నాను."

"అయితే, మా సుధ, నువ్వు ఒకే క్లాసన్న మాట."

"అమ్మా! చంద్ర, నేను కలిసే వెళతాం బడికి" అంది సంబరంగా సుధ.

"అలాగేనమ్మా. చాలా చీకటైపోయింది. మీ అమ్మగారూ వాళ్ళూ చూస్తూంటారు నీకోసం. కృష్ణా! చంద్రికను వాళ్ళింటి దగ్గర దిగ విడిచి రా" అంది.

"నేను వెళ్ళిపోగలనండి" అంది.

"రేపు వస్తావు కదూ?" అడిగింది సుధ.

"ఊఁ!" అంటూ పరుగు తీసింది చంద్రిక.

ఆ విధంగా పరిచయమై స్నేహంగా మారిపోయింది. కృష్ణ కూడా చంద్రికతో చాలా చనువుగా ఉండే వాడు. ముగ్గురూ కలిసి బడికి వెళ్ళేవారు. వాళ్ళ తిరగని చోటుండేది కాదు ఆ పల్లెలో. ఆడపిల్లలా కనిపించే వాడు కాని, చెఱువులో పడి ఈ ఒడ్డు నుండి ఆ ఒడ్డుకు ఈదేవాడు. ఎంత పెద్ద చెట్టయినా అవలీలగా ఎక్కేసేవాడు. రోజూ చెరువులోని తామర పువ్వులు రాజేశ్వరికి తెచ్చి ఇచ్చేవాడు పూజకు. కోలగా, చురుగ్గా ఉన్న ఆ కళ్ళలో ఎంత సుకుమారత్వం కనిపించేదో, సమయం వస్తే అంత పట్టుదలతో, రోషంతో మిలమిలలాడేవి. చంద్రకు తెలియని పాటాలూ అవీ కృష్ణచేత చెప్పించుకునేది. జామిపళ్ళు, మామిడి కాయలూ అవీ తెస్తే వాళ్ళ చెల్లికన్నా చంద్రకే మంచివి ఎంచి ఇచ్చేవాడు. సుధ చూస్తే — "అమ్మా! అన్నయ్య చంద్రకి మంచివి ఇచ్చేశాడే" అని చెప్పేది. వాళ్ళమ్మ గారు చిన్నగా నవ్వి ఊరుకునే వారు. రాత్రుళ్ళు వాళ్ళ అరుగుమీదో, వీళ్ళ అరుగు మీదో కూర్చుని కృష్ణ చెప్పే రాక్షసుల కథలు చెక్కిట చెయ్యి చేర్చి శ్రద్ధగా వినేది. ఆ కథల్లో యువరాజును కృష్ణగా ఊహించుకునేది చంద్ర. యువరాణి రూపాన్ని చంద్ర రూపంగా వర్ణించి చెప్పేవాడు కృష్ణ. ఒక రోజు ఇద్దరి మధ్య గిల్లి కజ్జా వచ్చింది. మూడు రోజులు ఇద్దరూ మాట్లాడుకోకుండా బింకంగా ఉన్నారు. చంద్ర కనిపిస్తే చాలు, రోషంగా కందిన ముఖాన్ని తిప్పుకునేవాడు కృష్ణ.

ఆ రోజు ఉదయాన్నే చెఱువుకు స్నానానికి వెళ్ళింది చంద్రిక.

అవతలి రేవులో కృష్ణ స్నానం చేస్తున్నాడు.

కృష్ణను చూడగానే చంద్ర మనస్సు ఆగలేక పోయింది.

"కృష్ణా! పూలు కావాలి" అని గట్టిగా అరిచింది. కృష్ణపూలు కోసి ఈదుకుంటూ వచ్చి చంద్రవైపు విసిరాడు. నీటిపై తేలుతున్న పూలను చంద్ర ఏరుకుంది. 'అడగ్గానే పూలను ఇచ్చాడు కాబట్టి కృష్ణ కోపం పోయినట్లే' అని తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది. పూసలు చేతపట్టుకుని తడి బట్టలతో గబగబా నడిచింది. కృష్ణ కూడా అటు వచ్చాడు. ఇద్దరూ ఒకరి నొకరు చూసుకుని నవ్వుకున్నారు హాయిగా.

కృష్ణ బొమ్మల పుస్తకం పట్టుకుని కూర్చున్నాడు. చంద్రిక, సుధ చెరొక వైపు కూర్చున్నారు బొమ్మలు చూడ్డానికి. ఒక దగ్గర పొట్టి జడలతో, పొట్టి గౌనుతో బాగా లావుగా, పెద్ద మూతితో కుక్కపిల్లను పట్టుకుని ఒక బొమ్మ ఉంది. సుధ నవ్వింది ఆ బొమ్మను చూసి.

"చంద్రలాగుంది ఈ బొమ్మ" అన్నాడు కృష్ణ, చంద్రను ఏడిపించాలని.

"అవును. చంద్రలాగే ఉంది." సుధ వంత పాడింది.

"నేను అలాగేం లేను" చటుక్కున లేచి పోయి దూరంగా జరిగింది.

సుధ ఇంకా ఏడిపించటం మొదలు పెట్టింది.

చంద్ర బాగా ఉడికిపోయి ముఖాన్ని ఎఱ్ఱగా చేసుకుని




సేల్సుడిపో: రైలుపేట, గుంటూరు.

కలం స్నేహితులు (Regd.)

స్త్రీ, పురుషులతో కలం స్నేహం చేయవచ్చును. ఉద్యోగ, ఆర్థిక, వివాహ, ఆరోగ్య, విద్య, వ్యాపార స్నేహ సంబంధాలు పెంపొందించుకొనవచ్చును. విదేశాలలో మిత్రులను సంపాదించేందుకు, ప్రాస్పెక్టస్కై 20 పైసల స్వంత చిరునామాగల కవరు వెంటనే పంపండి. ప్రెసిడెంటు :

ఆశాజ్యోతి కలంస్నేహితుల
కలయిక బృందం,
36-108-ఎ, పేట, కర్నూలు (A.P.)

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి–
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భపోషణకు.
సుఖ ప్రసవమునకు :
గర్భరక్షక
వేవిళ్ళకు, మలబద్ధకమునకు :
హాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు
క్షీరవృద్ధికి :
సౌభాగ్యశొంఠి
72 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు
కేసరి కుటీరం ప్రైవేట్ లి.,
మద్రాసు - 14.
ఏజంట్లు: సీతారామజనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.
SWASTIK

చిన్ని ఎర్రటి లేత పెదవులను మరీ చిన్నగా ముడుచు కుని కూర్చుంది కోపంగా.

చంద్రకు చాలా కోపం వచ్చిందని గ్రహించాడు కృష్ణ.

"సుధా! మనం ఈ వేళ సినిమాకు వెళదాం" అన్నాడు.

చంద్రకు సినిమాలంటే చాలా సరదా కాని, వాళ్ళమ్మ, నాన్న ఎప్పుడూ వెళ్ళరు. అందుచేత చంద్ర కూడా వెళ్ళడానికి అవకాశం ఉండేది కాదు. కృష్ణ వాళ్ళతో స్నేహమయిన దగ్గిర నుంచి ముగ్గురూ కలిసి వెళుతున్నారు. సినిమా అనగానే చంద్ర ముందు తయారై పోయేది. కృష్ణ ఇప్పుడు సినిమా అనగానే చంద్ర ముఖం కొంచెం ప్రసన్నంగా మారింది.

"ఏం సినిమా, అన్నయ్యా?" సుధ అడిగింది.

"చంద్రికా పిక్చర్స్ వారి బంగాళదుంప సినిమా" అన్నాడు కృష్ణ, వచ్చే నవ్వును దాచుకుంటూ, చంద్రిక ఉడికిపోయిందని.

"నే నేం సినిమాను కాను" అంది రోషంగా.

"నువ్వు సినిమావని కాదు, మొన్న మనం చూసిన సినిమాలో పాపలాగున్నావని అలా గన్నాను" అన్నాడు కృష్ణ.

"నేను నిజంగా ఆ పాపలా ఉన్నానా?" కోపాన్ని మరిచి, ఆనందంగా అడిగింది.

"ఊఁ. నిజంగానే. సుధ నడుగు కావలిస్తే" అన్నాడు కృష్ణ, ఏలాగైతే నేం చంద్ర కోపం పోయిందని తేలికపడుతూ.

"అవును. నీలాగే ఉంది" అంది సుధ, అవుననక పోతే అన్నయ్య తనను సినిమాకు ఎక్కడ తీసుకుని వెళ్ళడో అని.

"అబ్బా! తను ఎంచక్కా సినిమాలో పాపంత బాగుంటున్న మాట" అని సంబరపడిపోయింది చంద్ర. చంద్ర అమాయకత్వానికి కృష్ణ మనస్సులో నవ్వు కున్నాడు.

కృష్ణ వాళ్ళమ్మ ఊరికెళ్ళింది, ఎవరో దూరపు బంధువు చనిపోయారని. బడి మానెయ్యాలని కృష్ణ, సుధ ఉండిపోయారు. వాళ్ళ నాన్న గారు ఆఫీసు పని మీద ఏదో ఊరు వెళ్ళారు. "సాయంకాలానికి వచ్చే స్తారు — కొంచెం చూస్తుండ" మని రాజేశ్వరితో చెప్పి వెళ్ళింది కృష్ణ వాళ్ళమ్మ.

ఉదయం ముగ్గురు బడికి వెళ్ళిపోయారు. కృష్ణ అన్నం ఎలాగో శ్రమపడి వండాడు. మధ్యాహ్నం బడి నుంచి వచ్చేసరికి మూతపెట్టకుండా వదిలేసిన అన్న మంతా ఎలుకలు పాడుచేశాయి. సుధ కోపంతో కాచి ఉంచిన పాలనంతటిని త్రాగేసింది. కృష్ణ ఏమనకుండా తిరిగి బయటికి వెళ్ళిపోయాడు ఆకలితో. సాయంకాలం ఇద్దరూ ఆకలితో కూర్చున్నారు.

చంద్ర వచ్చింది.

"అన్నం వండుకోలేదా?" అడిగింది.

లేదన్నట్లు తల ఊపింది సుధ.

"ఇప్పుడు వండుతాను" అన్నాడు కృష్ణ.

"ఇంకెప్పుడు వండుతావు? చాలా చీకటయి పోయింది." చంద్ర అంది.


"నేను పాలన్నా తాగాను కాని, అన్నయ్య ఏమీ తిన లేదు" అంది సుధ కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా.

చంద్ర మనస్సంతా కృష్ణమీద జాలితో నిండి


## బంపర్ ఆఫరు
## ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్ ఫండ్ రాఫిల్

★ మొదటి బహుమతి: అయిదు లక్షలు
★ 2 వ బహుమతి: మూడు లక్షలు
★ 3 వ బహుమతి: ఒక లక్ష
★ 4 వ బహుమతి: యాభై వేలు
★ 5 వ బహుమతి: ఇరవై అయిదు వేలు
ఇంకను అనేక ఇతర బహుమతులు

మొత్తం బహుమతులు: 12½ లక్షలు
మీ అదృష్టాన్ని పరీక్షించుకొనండి.
వెంటనే టిక్కెట్లు తీసికొనండి.
అన్ని పోలీస్ స్టేషన్లలోను, పోలీస్ ఆఫీసులలోను లభిస్తున్నవి.
టిక్కెట్టు ఒక రూపాయి మాత్రమే




స్టాకిస్టులు: రాజ్‌కోట్ ట్రేడింగ్ కం., 4, బందరు వీధి, మద్రాసు-1

పోయింది. పరుగున గదిలోకి వెళ్ళి తిరిగి క్షణంలో వచ్చేసింది.

"అమ్మ మా ముగ్గురికి అన్నం పెట్టి కంచాల దగ్గర కూర్చుంది. రండి." పిలిచింది చంద్ర. సుధ ఆనందంగా లేచి పరుగెత్తింది. కృష్ణ కూర్చున్న చోటు నుంచి కదలలేదు.

"రా, కృష్ణా!"

"రా, అన్నయ్యా!"

"[illegible] నువ్వు వెళ్ళు. నేను తరవాత వస్తాను" అన్నాడు [illegible].

"నువ్వు రాకపోతే నేనూ వెళ్ళను." కృష్ణ పక్కన కూర్చుండి పోయింది చంద్ర.

"ఎలా తిట్టారు [illegible], వస్తాను" అన్నాడు కృష్ణ.

"[illegible] ముగ్గురం వెళదాం, రా!" అని లేచి కృష్ణ చెయ్యి పట్టి లాగింది.

తలెత్తి చంద్ర కళ్ళలోకి చూశాడు. ఆ వాలెడేసి నీలాల కనుల నుంచి అభిమానం వెన్నెలలాగా కురుస్తున్నది. ఇంకా సరిగా ఊహ కందని కృష్ణ మనస్సు ఆ వెన్నెలతో నిండి చల్లని హాయిని పొందింది. మారు పలుకకుండా ఆ చేయిని అలా పట్టుకునే చంద్ర వెంట నడిచాడు.

* * *

[illegible] సంవత్సరములు గడిచిపోయాయి. కృష్ణ నాన్నకు ట్రాన్స్‌ఫర్ అయిపోయింది. చిన్ననాటి నుంచి పెనవేసుకున్న వాళ్ళ చెలిమి విడిపోయింది. లతల్లా పెనవేసుకున్న వాళ్ళ హృదయాలు దూరమైపోయాయి.

చంద్రిక కన్నీళ్ళతో వాళ్ళను వీడ్కోలిపింది. సుధ కనుల నిండా నీరు! కృష్ణమాత్రం చెక్కుచెదరకుండా గంభీరంతో చంద్రికకు ధైర్యం చెప్పాడు.

ఆ సంవత్సరమంతా దిగులుగా గడిపింది చంద్రిక. ఎప్పుడూ అంతంతమాత్రం ఆరోగ్యంతో ఉండే తండ్రి హఠాత్తుగా కన్ను మూయటంతో చంద్ర, రాజేశ్వరి ఒంటరిగా మిగిలిపోయారు. తండ్రి పోయిన దుఃఖంలో కృష్ణ వాళ్ళు వెళ్ళిపోయిన బాధను మరిచిపోయింది. పెద్దకర్మలు ఓటుపు ముగియగానే వాళ్ళ బాబాయి వచ్చి తీసుకు వెళ్ళిపోయారు చంద్రను, రాజేశ్వరిని.

బాబాయి ఆదరంతో, కరుణతో బి. ఎ. ముగించింది. ఉద్యోగం కూడా దొరికింది. కృష్ణ జ్ఞాపకాలు ఏ నాడో కాలంలో కలిసిపోయాయి.

* * *

గిల్లా [illegible] హృదయం బరువెక్కినట్లుంది. ఏ నాటి కృష్ణ! ఈ వేళ గ్రీటింగ్స్ రావటం వలన గుర్తు చేసుకోవలసి వచ్చింది. ఎక్కడున్నాడో ఏమో? సుధకు పెళ్ళయిపోయి ఉంటుంది. తనను చూసినా గుర్తు పట్టలేరు. అప్పుడే వాళ్ళ నాన్న గారు పెద్ద ఉద్యోగం చేసేవారు. చాలా ధనవంతులు కూడా. అలు తను వాళ్ళ మనస్సుల్లో ఏ నాడో చెరిగిపోయి ఉంటుంది. సుజాత అనటం వలన గుర్తు తెచ్చుకున్నాను కాని, నాకుమాత్రం గుర్తుందా? ఆ నాటి చంద్ర చిలిపిగా చిందులు వేసే చిరునవ్వుల వెలుగు. ఈ నాటి నాకు నా భవిష్యత్తే గోచరించుట లేదు. బాధ్యతల బరువు నెత్తిమీదున్న భారమైన బ్రతుకు. ఈమాత్రం జీవనాధారమైనా బాబాయి దయవలన కలిగింది. నా జీవితం ఎలా గడుస్తుందో నాకే తెలియదు. భవిష్యత్తును ఊహించుకోవాలంటేనే భయం కలుగుతుంది. నా వలన అమ్మ మంచాన పడింది. పిన్ని ఏ విధంగా చూస్తున్నదో అమ్మను?

బాబాయి అయితే ప్రేమను పంచిపెట్ట గలడు కాని, పిన్ని ప్రేమ తన పిల్లలకే పరిమితం. పైకి ఏమీ అనకపోయినా బాబాయిని చాటుమాటుగా సాధిస్తూనే ఉంటుంది. బాబాయి పిన్ని మాటలను లక్ష్యపెట్టరు. మహోన్నతుడయ్యకు నేరం లేని ఎవరో ప్రేమాభిమానాలు. ఉన్న రెండు రోజుల్లైనా ఎంతో గారంగా చూస్తాడు. చెల్లి మాధురి కూడా మంచిదే! నాతో వస్తానని ఎంత సంబరపడిందని! తీసుకెళ్తా నవగానే ఎగిరి గంతేసింది. కాని, పిన్ని మాధురిని దెబ్బలాడటం తను వినే విన్నది.

"దానికంటే అలా ఒంటరిగా ఊళ్ళంట ఉండటం అలవాటు. పొట్ట చేతో పట్టుకుని ఉద్యోగం చెయ్యక పోతే దాని పొట్టేలా నిండుతుంది? ఇప్పటివరకు మీ నాన్న దాని భారాన్ని నెత్తిన పెట్టుకున్నారు బుద్ధి లేక. నీ కేం కర్మ అలా ఉండటానికి! ఆడంటే సిగ్గూ, ఎగ్గూ లేకుండా ఒంటరిగా ఉండగలుగుతున్నది కాని, ఇంకొకరు ఉండలేరు. మీ నాన్న బి. ఎ. చెప్పించారు కాని, ఏదో చిన్న సంబంధం చూసి ముడిపెట్టొయ్యమంటే విన్నారు కాదు. నువ్వు దాని వెంట వెళ్ళటానికి వీల్లేదు. ఏమాత్రం వీలు లేదు" అని మాధురిని కసురుకుంది.

మాధురి ఉక్రోషం ముఖంతో వచ్చింది తన దగ్గరకు.

"అమ్మ వద్దంది" అంది కళ్ళలో నీళ్ళు తిరుగుతూండగా.

"అవునమ్మా, నువ్వక్కడ ఉండలేవు" అంది తను విలాగో.

"అక్కా! అమ్మ మాటలు నువ్వు విన్నావా? నన్ను వద్దన్నందుకు కాదు గాని, నిన్ను గురించి అన్ని మాటలు అన్నందుకు చాలా బాధగా ఉంది" అంది రెండు చేతుల్లో ముఖం దాచుకుంటూ.

"నా దురదృష్టం అది. నువ్వు బాధపడకు, మధూ! నువ్వు, అన్నయ్య చూపే ఆదరణలోనే నేనిలా బ్రతుకగలుగుతున్నాను. మీరు కూడా నన్ను తిరస్కార భావంతో చూసి ఉంటే నేనెంత చిత్ర హింసకు గురి అగుదునో? మీ ప్రేమ చాలు నాకు" అని మాధురి కళ్ళు తుడిచి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. అన్నిటి కన్నా సుజాత స్నేహంలోనే తను ఎక్కువగా సేదతీరింది. తనను ప్రాణంలో ప్రాణంగా చూస్తుంది. కల్మషమెరుగని నిండు హృదయం ఆమెది. ఆమె నిండు మనస్సును గుర్తించి ఆదరించే బావ ఉన్నాడు. ఈ ఏటితో వాళ్ళ బావ సుందర్ చదువు అయిపోతుంది. ఉద్యోగంకు దొరికిన వెంటనే సుజాతను చేసుకుంటాడు. సుందర్ తలిదండ్రులకు సుజాతను చేసుకోవటం ఇష్టం లేదు. వాళ్ళడిగినంత కట్నం సుజాత తల్లి తండ్రులు ఇవ్వలేక పోవటమే అందుకు కారణం. వాళ్ళు ఆస్తిపరులైన ఉండి కూడా ఇంకా కొడుకు కట్నం మీద ఆశ. సుందర్ మాత్రం సుజాతను మనసారా ప్రేమించాడు. సుందర్ ఇష్టం పైనే సుజాత ఉద్యోగం చేస్తున్నది. వారానికి రెండు ఉత్తరాలైనా వ్రాస్తుంటాడు. సుజాత బ్రతుకు బాటను వెతుక్కోనక్కర లేదు. సుజాత అదృష్టవంతురాలు.

సుజాత పక్కన కూర్చుని నన్ను కదుపుతూ లేపుతుంటే నాకు తెలివి వచ్చింది.

(తరువాయి 121 వ పేజీలో)


దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మద్రాసు - 600017.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టం లేదు. కాని మా "కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగా మారి అటుపైన నల్ల వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-.

PREM TRADING CO. (V. N.) P.,
P.O. Katri Sarai (Gaya).

22 - బంగారు కవరింగ్ చేయబడిన

దేవి

ఆభరణములు ధరించండి.




దేవి గోల్డు కవరింగ్ వర్క్సు, చిలకలపూడి, P.O. మచిలీపట్టణం-2.

ఉచిత కేటలాగుకై 40 పై. పోస్టు స్టాంపులు పంపండి

# రాగహృదయాలు

(111 వ పేజీ తరువాయి)

"అమ్మాయిగారు స్వప్న లోకాలలో విహరిస్తూ నిదురిస్తున్నారు కాని ఇక లేవండి" నిర్మలంగా నవ్వుతూ చిలిపిగా అంది.

"టైమెంత అయిందేం?" నేను ఒక్క ఉదుటున లేచి కూర్చుంటూ అడిగాను.

"ఏడున్నర."

'బాబోయ్! ఎంతసేపు నిద్రపోయాను! నన్నెందుకు లేపలేదు." చిరుకోపంతో అడిగాను.

"కొంపమునిగిపోయే పనేముంది నిన్ను లేపడానికి!"

"ఎందుకు లేదు? నువ్వు చేసేస్తావు నన్ను లేపకుండా. ఇదేం నీకు న్యాయం కాదే" అన్నాను నొచ్చుకుంటూ.

"నీకు నేను, నాకు నువ్వు చేసుకోకపోతే ఇంకెలాగే! అయినా, నువ్వు నిదురపోతుంటే ఎవరికైనా లేపా లనిపించదు. మూసుకున్న విశాలమైన కనురెప్పల క్రింద నీలి నీడ ఏర్పడగా, చిలిపిగా నవ్వుతున్నట్లుండే పెదవులు, ముఖంపైన ముసురుకున్న ముంగురులతో ప్రశాంతంగా నిదురపోతున్నప్పుడు నీ అందం ఇంకా ఇనుమడిస్తుంది. కలలా నవ్వుతున్నట్లుండే నీ కనులె అందానికి అందంలా ఉంటాయి" అని నా కనులను సున్నితంగా చుంబించింది.

"కళ్ళలో హృదయాన్ని పెట్టుకుని చూసే నీ కంటికే నేను అందంగా కనిపిస్తాను" అన్నాను నవ్వుతూ.

"నా కంటికే కాదు, అందమంటే ఏమిటో తెలిసిన ఎవరి కంటికైనా నీ అందం కనిపిస్తుంది. తెలుపు ఒక్కటే కాదు అందమంటే. అయినా నీ ఒంటి రంగు తెలుపే. ఎక్కువ తెలుపు కాదు కాని, సిరులు చిందుతూ ముద్దులొలికే నీ మోమే ముచ్చట గొలుపుతుంది. నీ కళ్ళలోనే ఉన్నాయి కోటి అందాలు. అన్ని సౌందర్యాలను మించిన హృదయ సౌందర్య ముంది నీలో."

"నీ వర్ణన ఇంక చాలించు, తల్లీ!" అంటూ పైకి లేచాను.

"నే నన్నదేం అతిశయోక్తి కాదమ్మాయి. నేను వర్ణిస్తే ఎలాగూ వినాలనిపించదులే. రేపు నీకు రాబోయే వా రెవరైనా ఇలా వర్ణిస్తే అప్పుడు అర మోడ్పు కనులతో పరవశంగా వింటూ మురిసిపోతావు" అంది కొంటెగా సుజాత.

"ఆట పట్టించడానికి నేను బాగా దొరికానే!"

"కాదు. ఆడుతూ నీ చెలిమిలో కలిసి కరిగిపోవా లని."

"నీ చెలిమి చిందించిన తేనెలో కరిగిన మాటలు వింటూనే పరవశించి పోతాను. నీ మాటల్లో కురిసే మమతల మధువే నేను కోరేది. ఆ మధువులో మనసు తీరా తడిసి నీ హృదయాన్ని చుట్టుకుపోతాను" అని సుజాత మెడచుట్టూ చేతులు పెనవేశాను.

"చల్లని నీ స్నేహం ఎవరికోగాని లభించదు. మన ఇరువురిది స్వచ్ఛమైన స్నేహం" అని చెదిరిన ముంగురులను సవరించి, "వెళ్ళి ముఖం కడుక్కునిరా, కాఫీ చల్లారిపోతుంది" అంది ప్రేమగా.

ముఖం కడుక్కుని వచ్చేసరికి వేడి, వేడి కాఫీ అందించింది.

స్నానం చేసి వచ్చి జుట్టు విప్పాను జడ వేసుకుందామని. దువ్వెన తీసుకుని వచ్చింది సుజాత.

"నేను వేస్తాను రావే!" అంది. వెళ్ళి సుజాత ముందు నిలబడ్డాను.

"పిసంతా పరుచుకున్న నీ నీలి కురులుపై నుండి క్రింద కురిసే జలపాతంలా ఉన్నాయి. కొసలు చిక్కు విప్పాలంటే నం/గాలి" అంది.

"మీ బావ దగ్గరి నుంచి ఉత్తరం వచ్చిందా?" అడిగాను. మళ్ళా వర్ణించటం మొదలు పెడుతుందేమో నని భయం వేసి.

"ఊహూఁ రాలేదు. అత్తయ్య దగ్గరకు వెళ్ళామోనే?" అంది.

"వారానికి రెండు ఉత్తరాలు వ్రాస్తుంటారు. ఏముంటాయే విశేషాలు!" అడిగాను కొంటెగా.

"ఏ ముంటాయో? నీ కెవరయినా వ్రాసినప్పుడు తెలుస్తుందిలే" అంది.

"నా కెవరూ రాయ నక్కర లేదు" అని ఆఫీసుకు బయలుదేరాను.

* * *

"అయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నారు."

'ఇందాక టైపు చేసిన దానిలో ఏం తప్పులున్నాయో పిలుస్తున్నారు' అనుకుని లేచి వెళ్ళాను. స్ప్రింగ్ డోర్స్ తెరుచుకుని లోపల అడుగు పెట్టాను. ఎదుటి కుర్చీలో ఆఫీసరు గారు కూర్చుని ఉన్నారు. ఆఫీసరుగారి కెదురుగా ఉన్న కుర్చీలో ఇంకొకొక వ్యక్తి కూర్చుని ఉన్నాడు.

"చూడండీ, చంద్రికా! ఈ కాగితాలు అర్జెంటుగా టైప్ చేసి ఇవ్వాలి" అన్నారు ఆఫీసరుగారు. అతని కెదురుగా కూర్చున్న వ్యక్తి చటుక్కున వెనుకకు తిరిగి చూశాడు. నేను అతని కేసి చూడకుండా కాగితాలు తీసుకుని వచ్చేశాను.

సాయంకాలం ఆఫీసు గేటుగుండా బయటకువచ్చాను, నుదుటిపై పట్టిన స్వేదబిందువులను కర్చీఫ్‌తో అద్దుకుంటూ. బస్‌స్టాప్‌కు కొంచెం దూరం నడవాలి. సడన్‌గా ఒక కారు వచ్చి ఆగింది. ముందుకు అడుగు వేయబోయిన నేను విస్మయంగా చూశాను. డోరు తెరిచి ఒక వ్యక్తి దిగాడు. ఖరీదైన బట్టల్లో, బలంగా, ఎత్తుగా, హుందాగా ఉన్నాడు.

"మిస్ చంద్రికా! నేను డ్రాప్ చేస్తాను రండి" అన్నాడు ఆ వ్యక్తి తమాషాగా నవ్వుతూ. "ఎవరు మీరు?" కోపం, విస్మయం మిళితమైన స్వరంతో అడిగాను. నా పేరు కూడా ఎలా తెలుసా అనుకున్నాను.

"నాతో రావటానికి మీకు అభ్యంతరమా? నేనేం అంత ప్రమాదకరమైన మనిషిని కాను లెండి!" అన్నాడు ఆ వ్యక్తి కళ్ళలో కొంటెతనం మెరుస్తుండగా.

ఆ మాటల తీరు నాకు పరిచితమైనదిగా, కోలగా ఉన్న ఆ కళ్ళలో చురుకుదనం ఎప్పుడో, ఎక్కడో చూసినట్లు లీలగా తోస్తున్నది. అయినా ఆ భావనను పక్కకు నెట్టి, అతని చనువుకు ఒళ్ళు మండి, "సంస్కారం గల ఏ మనిషి ఇంత అసభ్యంగా ప్రవర్తించడు. అపరిచిత వ్యక్తితో రావటానికి ఏ స్త్రీ సాహసించదు" అని విసురుగా ముందుకు అడుగులు వేశాను. అతను నా వెనకే వస్తున్నాడు.

"ప్లీజ్! వివరాలన్నీ తరవాత చెబుతాను. ఇప్పటికే నలుగురి దృష్టిని ఆకర్షించాం" అన్నాడు. నేను కోపంగా తల ఎత్తి చూశాను. అదే కొంటె నవ్వు అతని పెదవులపై తాండవమాడుతున్నది. నాతోబాటు

# కళికలు

**దాశరథి**

ఐశ్వర్యం ఉన్నది మన చేతిలో
 గుర్తింపు మాత్రం పరి గోతిలో!
దప్పి తీరదని నే నంటాను
నీళ్ళు లేని మన నూతిలో

పడవ నడపలేనివాడు నావికుడు!
పాట పాడలేనివాడు గాయకుడు!
అందుకనే వేదనతో నే నంటాను
ప్రజల నడపలేనివాడు నాయకుడు!

పైపై తళుకులు కల్ల సుమా!
లోపలిదంతా డొల్ల సుమా!
నిజం తెలియమని నే నంటాను
లేదా కొంపే గుల్ల సుమా!

నింగి (1) 'కితాబు'గ చేశాను
చుక్కల (2) 'హిసాబు' వేశాను
ప్రేయసి కోసం వేచి వేచి
తుదకు మంచమే వేశాను

రోజుకో రాజు దిగివాయె
రాజ్యం ప్రజాళి పాలాయె
దండగ రాజుల నమ్మినవారికి
తండులమ్ములే కరువాయె

బండను కోయాలి కుసుమ దళం
గుండెను కోయాలి నయన జలం
కదనరంగమున———నే నంటాను
కత్తిని మించాలి కవుల కలం

భారతీయులది భాగీరథి
పాకీయులది రావీ నది
నదు లెట్లున్నా నే నంటాను
కలుసుకోవలె మది, హృది

ఉత్తరాన గల హిమాచలం
దక్షిణాన గల జలధిజలం
మన అందరిదని నే నంటాను
అనుభవించు స్వాతంత్ర్య ఫలం

నవ బాష్పధారలో నవ్వు కాగలవు
ముళ్ళ తీగలలోన పువ్వు కాగలవు
యత్నించి చూడమని అంటాను నేను
రాళ్ళ రాసులలోన రవ్వ కాగలవు

డబ్బుకొఱకు గడ్డి తినని రోజుల కోసం
వెలకై రవళించబోని గాజులకోసం
అందరమూ కృషి చేయాలంటా నేను
అట్టడుగున ఉన్న జనుల మోజుల కోసం

ఎండిపోయిన బల్లుల్లా పిల్లలు
చెపజాలని గొవ్వల్లా తల్లులు
మన దేశం బొమ్మ ఇదని నే నంటాను
తక్కిన చిత్రాలన్నీ మురిపించే కల్లలు

(1) పుస్తకం (2) లెక్క ★

బయటకు వచ్చిన ఆఫీసు గుమాస్తాలు మమ్మల్ని వింతగా చూస్తూ ఏమేమో అనుకుంటున్నారు. చూసిన దానిని చిలువలు పలవలుగా మార్చి చెప్పే నేర్పుంది వాళ్ళకు. అతనితో వెళ్ళకపోతే "ఎవడో బాగా వెంట పడ్డాడు." అని రేపు ఆఫీసులో కథగా చెప్పుకుంటారు. వెళితే "ఎవరో తెలిసిన వాడు కాబోలు, అంత చనువుగా అతనితో వెళ్ళింది. ఎన్నాళ్ళ నుండి పరిచయమో?" అని చలోక్తిగా చెప్పుకుంటారు. అటుగా వస్తున్న చాలా మంది మా ఇద్దర్ని చూస్తున్నారు. నేను వెళ్ళి కారులో కూర్చున్నాను.

అతను చిన్నగా నవ్వుతూ స్టార్ట్ చేశాడు. కారులో ఇద్దరం మాట్లాడలేదు. హోటల్ దగ్గర ఆగింది కారు. అతను దిగి, నన్ను దిగమన్నాడు.

"ఎందుకు? మా ఇంటి దగ్గర దింపెయ్యండి చాలు. మీరెవరో తెలియక పోయినా వెంటవచ్చానని మీకు అలుసుగా ఉన్నట్లుంది మీకు." కోపంగా అన్నాను.

"నేనెవరో నీకు తెలుసు. గుర్తుపట్టలేక పోతున్నావు. నాకై నేను చెప్పాలంటే నేను చెప్పినట్లు నువ్వు వినాలి" అన్నాడు. అతని చనువుకు విస్తుపోతూ అతనెవరో తెలుసుకోవాలనే కుతూహలంతో అతని వెంట వెళ్ళాను. ఫామిలీ రూమ్‌లో కూర్చున్నాం. సర్వర్ వస్తే ఏవేవో తెమ్మని చెప్పాడు. నేను అతన్నే చూస్తూ కూర్చున్నాను. అవును. ఇతనితో నాకు పరిచయమైన పోలికలు చాలా ఉన్నాయి. ఎవరా? అని ఆలోచనలో పడ్డాను.

అతను కుర్చీలో కూర్చుని సిగరెట్ తీసి తాపీగా వెలిగించుకున్నాడు. అతని ధీమా చూస్తుంటే నాకు మరీ కోపం ముంచుకు రాసాగింది.

"నేను పంపించిన గ్రీటింగ్ కార్డు నీకు చేరిందా, చంద్రా?"

'అంటే గ్రీటింగ్స్ పంపించిన కృష్ణకాంత్ ఇతనా?' ఆశ్చర్యంతో అనుకున్నాను. ఆ మాటే బయటకు అన్నాను.

"గ్రీటింగ్స్ పంపిన కృష్ణకాంత్‌నే కాదు, చిన్నప్పుడు నీతో చేరి ఆడి, పాడిన అప్పటి చిలిపి కృష్ణనే!" అన్నాడు అతను.

"కృ... ష్ణా!" నా కళ్ళను నేనే నమ్మలేక పోతున్నాను. సన్నగా, నాజూగ్గా అమ్మాయి అనిపించేలా ఉండే అప్పటి కృష్ణ బలంగా, ఎత్తైన ఛాయతో, నవ్వుతూ కన్పిస్తున్నట్లుండే పెదవులతో ఠీవిగా, దర్పంగా తయారయ్యాడా? కోలగా ఉండే ఆ కళ్ళలో చురుకుదనం, ఆకర్షణ మాత్రం అప్పటికీ, ఇప్పటికీ ఒకేలా ఉన్నాయి. నన్ను ఎంత ఏడిపించాడు తనెవరో చెప్పటానికి! అనుకుంటూ బొమ్మలా కూర్చుండిపోయాను.

"నువ్వు నన్ను చూసి గుర్తుపట్టలేకపోయావేం? గుర్తుపట్టలేనంతగా నాలో మార్పు వచ్చిందా?" కృష్ణ అడిగాడు.

"ఎలా గుర్తుపట్టగలను చిన్నప్పుడు చూసిన వారిని? ఇప్పటికీ నువ్వు కృష్ణ వంటే నమ్మలేక పోతున్నాను" అన్నాను నెమ్మదిగా ఆశ్చర్యం నుండి తేరుకుని.

"నువ్వు నన్ను నమ్మలేక పోయినా, నేనుమాత్రం నువ్వు నా చిన్నప్పటి చంద్రిక వనే నమ్మాను" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"మరి అక్కడే ఎందుకు చెప్పలేదు?"

"నిన్ను కాసేపు ఆట పట్టించాలని చెప్పలేదు."


"ఊం. నన్ను చూస్తే అందరికీ ఆట పట్టించాలని పిస్తుంది కాబోలు."

"ఒక్కొక్కరిని చూస్తే అలాగే అనిపిస్తుంది మరి" అన్నాడు, నా కళ్ళలోకి చూస్తూ.

జీవితంలో కృష్ణను చూస్తాననుకోలేదు. అలాంటిది నా ఎదురుగా కూర్చుని మాట్లాడుతుంటే నా మనస్సంతా ఆనందంతో నిండిపోయి ఎలాగో అయిపోతున్నది. అంతలో సర్వర్ ప్లేట్లలో ఏవేవో తెచ్చి మా ముందు పెట్టి వెళ్ళిపోయాడు.

కృష్ణ నా ముందుకు రెండు ప్లేట్లు తోసి "తీసుకో!" అన్నాడు.


మీరు బలహీనముగా వున్నప్పుడు, మీకు దగ్గు జలుబులు వదిలేటట్లు కనిపించదు




దీనికి పరిష్కార మేమిటంటే, దగ్గు జలుబులను ఎదుర్కొనేటప్పుడే, శరీరపు రోగనిరోధక శక్తిని పెంపొందించాలి. ఎర్ర లేబుల్ గల వాటర్‌బరీస్ కాంపౌండ్ మాత్రమే ఈ రెండు పనులను ఒకే సమయములో చేయగలదు. అది దగ్గు జలుబులకు ఉపశమనము కలిగిస్తుంది మరియు బలహీనతను పోగొట్టి శక్తిని పెంపొందించును. ఇప్పుడు 2 సైజులలో లభిస్తోంది.


శక్తి, ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు...

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎర్ర లేబుల్

అత్యంత నమ్మకమైన కుటుంబ టానిక్

వార్నర్-లాంబెర్ట్ వారి
అత్యుత్తమమైన తయారీ






అమృతాంజనం


తలనొప్పి, జలుబు, ఇతర బాధలను విరపాయంగా చప్పున పోగొడుతుంది

ఒళ్లునొప్పి, తలనొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, జలుబులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్

AM/7573

నానబెట్టిన పప్పులను రుబ్బు గ్రైండర్లు



★ ప్రత్యేకంగా తయారు చేయబడిన మా మినీ టైప్ గ్రైండరు ఇంటి వాడకానికి ఉత్తమమైనది.

★ ఇది సింగిల్ ఫేజ్ 230 వోల్టుల 1/6 హెచ్.పి. మోటారు అమర్చబడినది. దీని కరెంటు వాడకం నెలకు రు. 2/-లకు మించదు.

★ మోటారుతోసహా మినీ టైప్ గ్రైండరు వెల అన్ని పన్నులు చేరి రు. 975/-లు.

★ హోటళ్ళు, హాస్టళ్ళు, కాంటీన్లు మరియు వ్యాపార నిమిత్తములకు వేరు వేరు నమూనాలు [illegible]

వివరములకు దయచేసి వ్రాయండి:

శ్రీ బాలాజీ మిల్ స్టోర్స్,

145/ఏ, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్-3.

ఫోన్: ఆఫీసు: 77327 నివాసము: 78103

ARTEX

నేను ఒక్క గులాబ్‌జామ్ మాత్రం తిని ఊరుకున్నాను.

"ఏం, పరాయి మగాడు తెప్పిస్తే తినకూడదా?" అడిగాడు.

"అదేం కాదు. అయినా నువ్వు నాకు పరాయివాడివా? స్నేహితుడవు. నిన్ను చూసిన ఆనందంతో నాకు తినాలనిపించలేదు" అన్నాను.

"ఉదయం నన్ను మీ ఆఫీసులో చూడలేదా?" అడిగాడు.

"ఊహూఁ వెనకగా చూశాను. అయినా నే నిక్కడ ఉన్నట్టు నీ కెలా తెలిసింది?" కుతూహలంగా ప్రశ్నించాను.

"నేను ఈ ఊరు వచ్చి రెండు నెలలవుతుంది. మీ ఆఫీసరు రామనాథ్ నాకు తెలిసిన వాడు. ఉగాది రెండు రోజు లుందనగా నువ్వు, ఇంకొక అమ్మాయి బట్టలేవో కొనుక్కొని షాపులోనుండి బయటకు వస్తున్నారు. అప్పుడు నేను పక్కనే ఉన్న రెడీ మేడ్ బట్టల షాపు దగ్గర నిలబడి ఉన్నాను. రామనాథ్ పిల్లలకు బట్టలు కొనాలని షాపులోకి వెళ్ళాడు. నేను లోనికి వెళ్ళబోయి నిన్ను చూసి ఆగిపోయాను. నీ పోలికలన్నీ నాకు గుర్తుకు వచ్చాయి. అన్నింటినీ మించి నీ కంఠం మీద ఉన్న పెద్ద పుట్టు మచ్చ నువ్వు చంద్రవే అని పట్టి ఇచ్చింది. 'చూడు, కృష్ణా, ఈ బట్టలు బాగున్నాయా?' అని అడగ వచ్చిన రామనాథ్ వెళ్ళిపోతున్న నీ వైపే చూస్తుండటం గమనించి తనూ అటు చూశాడు. నిన్ను చూసి, 'ఆ అమ్మాయి మా ఆఫీసులోనే పని చేస్తున్నది. పేరు చంద్రిక. నీకు తెలుసా ఆ అమ్మాయి?' అని అడిగాడు. తెలుసని చెప్పాను. అతనే నీ అడ్రెస్ చెప్పాడు. ముందు నేనే రావాలనుకున్నాను కానీ, నిన్ను ఆశ్చర్యంతో, ఆత్రతతో ముంచెత్తాలని గ్రీటింగ్స్ పంపాను. ఉదయం నీ కోసమే ఆఫీసుకు వచ్చాను. రామనాథ్ నిన్ను పిలుస్తానన్నాడు. ఏదో పని మీద పిలు, చూస్తాను అన్నాను, నీకైనా నేను గుర్తు పడతావేమోనని. నువ్వు వచ్చావు కాని నన్ను చూడనే లేదు. ముఖాముఖి వచ్చి పలకరించినా పోల్చుకోలేక పోయావు." కృష్ణ నవ్వుతూ ఏదో కథ చెప్పినట్టు తమాషాగా చెప్పాడు.

"సుధ, అమ్మ, నాన్న బాగున్నారా?" జ్ఞాపకం వచ్చి అడిగాను.

"నాన్న ఈ మధ్యనే మాకు దూరమయ్యారు. అమ్మ యాత్రల కని వెళ్ళింది. సుధ ఢిల్లీలో ఉంది. మూడేళ్ళయింది పెళ్ళయి. మరి నీకో?" అని కొంటెగా ఆగిపోయాడు.

నేను తల వంచుకున్నాను. రక్తం బుగ్గల్లోకి పాకింది. ఏమని చెప్పాలి? నా గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

"సమాధానం నాకు తెలుసులే. చాలాకాలం తరవాత కలుసుకున్నాం కదా ఒక గంట ఆగి భోజనం చేసి వెళదాం" అన్నాడు.

"ఊహూఁ, [illegible]. [illegible] వెళ్ళిపోవాలి" [illegible]

"ఏం నాతో కలిసి తినటం ఇష్టం లేదా? మనం పెద్దవాళ్ళ మవటమే మన స్నేహానికి అభ్యంతరమా?"

"ప్లీజ్! ఇంకొకసారి ఎప్పుడైనా తీసుకుందాం. నా ఫ్రెండ్ చూస్తుంటుంది. ఇప్పటికే చాలా ఆలస్యమైంది" అన్నాను.

"నీ మూలంగానే ఆలస్యమైంది. నన్ను వెంటనే గుర్తు

పట్ట ఉంటే అయ్యేది కాదు'' అన్నాడు.

''మరి నీలా చూడగానే గుర్తుపట్టే అంతటి శక్తి లేదు నాకు.''

''పద, వెళదాం.'' ముందు నడిచాడు. మా వీధి చివర దిగిపోయాను.

కృష్ణ వెళ్ళిపోయాడు. సుజాతతో ఇదంతా చెప్పాలని నా మనస్సు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నది. ఇంట్లో అడుగు పెట్టగానే పరుగున వెళ్ళి కిచెన్‌లో ఉన్న సుజాతను వెనుకగా రెండు చేతులతో చుట్టేశాను.

''ఏమిటే, చంద్రా! ఇంత ఆలస్యమైందేం ఈ వేళ'' అంటూ నన్ను ముందుకు లాక్కుని రెండు భుజాల మీద చేతులు వేసి మోచేతి దూరంలో నిలబెట్టి పరీక్షగా చూసింది.

''ఆ నీలాల కనులలో ఉత్సాహం చిందులు వేస్తున్నదే, ఏమిటి విశేషం?'' అడిగింది సుజాత.

''నన్ను చెప్పనిస్తున్నావా?'' కోపం నటిస్తూ అన్నాను.

''ఏమిటో చెప్పు.''

''నీ ఊహ నిజమైంది. కృష్ణకాంత్ కనిపించాడు.''

''ఆఁ! నీ చిన్ననాటి కృష్ణే! అయితే కథ మంచి రసవత్తర ఘట్టంలో పడబోతున్నదన్న మాట!'' అని నాకేసి చిలిపిగా చూసింది.

''ఉండు. కూర దింపేసి వస్తాను'' అని నన్ను వదిలేసి ఆ పనిలో పడింది. నేను లోపలికి వెళ్ళి కూర్చున్నాను. తడి చేతులు తుడుచుకుంటూ వచ్చింది.

''ఊఁ. ఇప్పుడు చెప్పు'' అని కూర్చుంది.

''నేనేం చెప్పను ఫో!'' అని బుంగమూతితో అటు తిరిగిపోయాను.

''మా బంగారు బుజ్జివి కదూ! ఇంక నిన్నేమీ అనను'' అని నా ముఖం పట్టి తన వైపు తిప్పుకుంది.

నేను అంతా చెప్పాను.

''అయితే నీ రూపాన్ని చాలా పదిలంగా అతని హృదయంలో నిలుపుకుని నిన్ను గుర్తుపట్టాడు. ఫరవాలేదు. చాలా నిండుగా ఉన్నాడు మనిషి. ఎటొచ్చి తనురి సంగతి ఏటూ తేలదు.''

''ఇదుగో! ఏమీ అనని మళ్ళీ మొదలుపెట్టావు. నేను అన్నం తినను ఫో!'' అని మంచంపై వాలిపోయాను.

''అయితే నేనూ తినను.'' అని సుజాత నా పక్కన కూర్చుని,

''పచ్చి చెడి ఎంతో ప్రయాసతో వండిన వంటంతా వృథా అయిపోతున్నది. నా శ్రమంతా దండగ. ఎంత కష్టపడినా ఫలితం లేకపోయింది'' అని తనలో తావే అనుకుంటున్నట్లు అంటున్నది.

నామీద నాకే కోపం వచ్చింది. ఆలస్యంగా ఇంటికి వచ్చాను ధీమాగా. సుజాత ఒక్కతే వంటంతా చేసింది. శ్రమపడి వంట చేయడమంతా పోయి తిరిగి తనపైనే అలుక సాధిస్తున్నాను. ఎంత చెడ్డదానను అనుకుని చటుక్కున లేచి కూర్చున్నాను.

''క్షమించు, సుజా! శ్రమంతా నీది. పైగా సాధిస్తున్నాను. పద, భోజనం చేద్దాం'' అన్నాను కళ్ళలో నీళ్ళు తిరుగుతూండగా.

''అదేమిటే అంతంత మాట లంటున్నావు? మన మధ్య అలాంటి మాటలకు తావేలేదు. నీ అలుక తీర్చటానికి అదొక్కటే మార్గం మరి. ఎందుకా కన్నీళ్ళు. ఏది, నవ్వు ఊఁ. నవ్వాలి మరి'' అంటూ గిలిగింతలు పెట్టింది. నవ్వేశాను.

''నువ్విలా కళ్ళలో తడి మెరుస్తుండగా నవ్వుతుంటే ఎలా ఉందో తెలుసా? చిరు జల్లు పడిన తరవాత కురిసే మనోహరమైన వెన్నెలలాగుంది'' అని నా కళ్ళ తడి అద్దింది తన చీర చెరగుతో.

(సశేషం)

వెలువడింది! సరికొత్త సాంఘిక నాటకం!!

''మనిషి - మమతా''

'చాణక్య శపథం' ఏకపాత్రాభినయం అనుబంధంతో సినీ కవి కొసరాజు పరిచయ వాక్యాలతో -

వెల: రు. 2-50

రచయిత: కొండముదిదత్తు, బి.ఏ.,
(ఆంధ్రప్రభ ఉపసంపాదకుడు)

ప్రతులకు:
శ్రీ జననీ పబ్లికేషన్స్,
108, వరదాముత్తియప్పన్ వీధి,
మద్రాసు-1.

ఆపరేషన్ ఎందుకు?
''అణుకిరణ చికిత్స''
(INSTRUMENT),
తెలియదా?

ఈ క్రింది వ్యాధులతో విసిగి వేసారిన వారికి కూడా యీ చికిత్సయే శరణ్యము.


క్షయ, అంతర్ వ్రణములు (స్త్రీలకు కూడ), కంతులు, రాళ్ళు, రక్తము గడ్డకట్టుట, లివరు మొదలగు ఏ అవయవమైనా పెద్దదగుట, ఇతర మార్పులు పొందుట, మరియూ పక్షవాతములు.

వివరములకు పోస్టు ఖర్చుల నిమిత్తం రు. 2/- లు పంపవలెను.

డైరెక్టర్:
అణుకిరణ చికిత్స,
రహిమాన్ పార్కు రోడ్డు,
విజయవాడ-2.
ఫోన్: 77002.




తెలుగు ఆంగ్ల భాషా బోధిని




3 మాసములలో స్వయంగా ఇంగ్లీషు చదువనూ, వ్రాయనూ, మాట్లాడనూ అతి సులభంగా నేర్చుకొనవచ్చును. వెల: పోస్టు ఖర్చుతో సహా రు. 6-50. తెలుగు హిందీ బోధిని: రు. 4-50. కుట్టుపని స్వబోధిని (పటములతో): రు. 5-00. 200 వర్తక రహస్యములు: ఇందులో సెంటు, సోపు, హేర్ ఆయిల్, సిరా, పౌడరు, అగరువత్తులు, సాంబ్రాణి, మైనపువత్తులు, వగైరా చేయు విధానములు కలవు. రు. 5/-.

KASTHURI AGENCY (A),
No. 34, P.K.G. Street, 1st Lane, Madras-1

